# LP Set-2019 – TPT

1. ఇండియాలో 2018 లో అత్యధిక జనాభా గల నగరం.

    1. ఫరీదాబాద్
    2. న్యూఢిల్లీ
    3. ముంబై
    4. గుర్గావ్

2. 2019 ప్రపంచ హ్యాపీనెస్ రిపోర్ట్ నందు భారత ర్యాంకు.

    1. 110
    2. 113
    3. 139
    4. 140

3. 2019 లోక్‌సభ ఎన్నికలలో పోలింగ్ కోడ్ ఉల్లంఘన జరిగితే ఓటర్లు రిపోర్టు చేయడానికి ఎలక్షన్ కమీషన్ ఒక ప్రత్యేక మొబైల్ యాప్‌ను తయారుచేసింది. దాని పేరు

    1. eVIGIL
    2. SUVIDHA
    3. ENCORE
    4. ECI Code

4. 2019 సంవత్సరంలో బెస్ట్ ఇండియన్ బ్రాండ్‌గా ఉన్నత స్థానంలో ఉన్నది.

   1. మహీంద్ర (Mahindra)
   2. డిమార్ట్ (Dmart)
   3. గొద్రెజ్ (Godrej)
   4. టాటా (TATA)

5. ఇటీవల మలేషియా సీరిస్ గెలుచుకున్న మహిళా హాకీ టీమ్ ఈ దేశానికి చెందినది.

   1. జర్మనీ
   2. స్పెయిన్
   3. ఇండియా
   4. మలేషియా

6. ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ ఆరోగ్యదినం జరుపుకునే రోజు.

   1. 5 జనవరి
   2. 7 ఏప్రియల్
   3. 9 మార్చి
   4. 11 మే

7. ఇటీవల ఆంధ్రప్రదేశ్ కోస్తాకు వచ్చిన తుఫాను.

   1. హేమి
   2. ఓమి
   3. ఫాని
   4. అక్కి

8. కొత్త రూ.20/– బ్యాంకునోటు వెనుకవైపు దేశం యొక్క ఈ సాంస్కృతిక వారసత్వానికి సంబంధించిన ముద్ర ఉంటుంది.

1. ఎల్లోరా గుహలు
2. అజంతా గుహలు
3. తాజ్‌మహల్
4. ఆగ్రా కోట

9. ‘BRICS’ నందలి ‘B’ అక్షరం సూచించు దేశం.

1. బాంగ్లాదేశ్
2. బెల్జియం
3. బ్రెజిల్
4. బహ్రెయిన్

10. ఇటీవల భారతదేశంలో జరిగినవి ఎన్నవ లోక్‌సభ ఎన్నికలు.

1. 16th
2. 17th
3. 14th
4. 18th

11. భారత రాజ్యాంగం మొదటిసారిగా ఎప్పుడు సవరించబడింది.

1. 1949
2. 1952
3. 1953
4. 1951

12. ఇటీవల కాగితరహిత ఖాతా ప్రారంభ సౌకర్యాన్ని ఎన్.ఆర్.ఐ.లకు కింది వానిలో ఏ బ్యాంక్ ప్రారంభించింది.

1. IDBI
2. ICICI
3. IFCI
4. SIDBI

13. జులై 2018 లో జరిగిన ఫుట్‌బాల్ ప్రపంచకప్పు పోటీలో గోల్డెన్ గ్లోవ్ బెస్ట్ గోల్‌కీపర్ అవార్డు అందుకొన్న ఆటగాడు

1. కోర్టియోస్ – బెల్జియం
2. ఎంబసె – ఫ్రాన్స్
3. లూకా మోడ్రిచ్ – క్రొయేషియా
4. హ్యారికేన్ – ఇంగ్లండ్

14. ప్రపంచంలోనే తొలిసారిగా ఓ వ్యక్తి యొక్క రంగుల, త్రీడీ ఎక్స్‌రే చిత్రాన్ని మెడిపిక్స్ సాంకేతికతతో తీసిన శాస్త్రవేత్తలు ఈ దేశస్థులు

1. బ్రిటన్
2. న్యూజిలాండ్
3. డెన్మార్క్
4. స్వీడన్

15. 2011 జనాభా గణాంకాల ఆధారంగా సెన్సస్ కమీషనర్ తాజాగా విడుదల చేసిన వివరాల ప్రకారం భారతదేశంలో హిందీ మాతృభాషగా గల వారి శాతం

1. 36.36
2. 43.63
3. 48.22
4. 39.45

16. 2019 ప్రపంచ హెపటైటిస్ దినము

1. జూన్ 18
2. జులై 18
3. జులై 28
4. జూన్ 28

17. భారతదేశంలో జిఎస్‌టి విధానం అమలులోనికి వచ్చిన తేది

1. జూన్ 1, 2017
2. ఏప్రిల్ 1, 2018
3. అక్టోబర్ 1, 2017
4. జూలై 1, 2017

18. వృత్తిపూర్వ ఉపాధ్యాయ విద్య శిక్షణా కోర్సులైన బి.ఇడి., డి.ఎల్.ఇడి., బి.పి.ఇడి. మొదలైన కోర్సులు నిర్వహించు కళాశాలలు ఈ సంస్థ యొక్క గుర్తింపును పొంది ఉండాలి

1. NCERT
2. SCERT
3. NEUPA
4. NCTE

19. పడే భారత్ – బడే భారత్ అనేది విద్యార్థులలో ఈ సంస్కృతిని పెంపొందించడానికి ఏర్పాటుచేయబడినది

1. చదవడం, రాయడం
2. ఆటలు, క్రీడలు
3. యోగ
4. కంప్యూటర్ పరిజ్ఞానం

20. పాఠ్యపుస్తకాలలో మొదటిసారిగా QR కోడ్‌ను ప్రవేశపెట్టడానికి చొరవతీసుకున్న సంస్థ

1. NCERT
2. CIET
3. SIET
4. CBSE

21. త్రిభుజంలోని మూడు కోణాల మొత్తం

1. $160^o$
2. $180^o$
3. $360^o$
4. $90^o$

22. 170071 – ఈ సంఖ్యలోని '7' యొక్క స్థాన విలువల భేదం

1. 69,630
2. 69,930
3. 70,000
4. 7,000

23. అతి చిన్న సంయుక్త సంఖ్య

1. 9
2. 2
3. 4
4. 6

24. $\frac{6}{7}+\frac{1}{5}+\frac{1}{4}$ ను సూక్ష్మీకరించిన ఏర్పడు భిన్నం

1. $\frac{130}{140}$

2. $\frac{125}{140}$

3. $\frac{127}{140}$

4. $\frac{183}{140}$

25. 6 యొక్క మొదటి ఐదు గుణిజముల మొత్తం

1. 90
2. 80
3. 89
4. 85

26. 24 : 72 నిష్పత్తి సూక్ష్మరూపం

1. 2 : 3
2. 1 : 3
3. 4 : 3
4. 2 : 5

27. 15, 20, 30 సంఖ్యల గ.సా.భా.

1. 30
2. 10
3. 5
4. 15

28. 0.07 దశాంశమును భిన్నంగా వ్రాసినచో....

1. $\frac{7}{100}$

2. $\frac{7}{10}$

3. $\frac{7}{1000}$

4. $\frac{17}{1000}$

29. 6c + 5d + 3c – 2d సమాసాన్ని సూక్ష్మీకరించిన....

1. 10c + 3d
2. 9c + 3d
3. 5c + 2d
4. 8c + 9d

30. ఒక రేఖపై గల బిందువులు ఇలా పిలువబడతాయి.

1. సమతల బిందువులు
2. సతలీయ బిందువులు
3. ఖండన బిందువులు
4. సరేఖీయ బిందువులు

31. 'ప్రతిజ్ఞ' పాఠ్య ఇతివృత్తం

1. సంస్కృతి
2. నైతిక విలువలు
3. సామాజిక చైతన్యం
4. సామాజిక స్పృహ

32. 'పాలితులు పాలకులను అనుసరించటం సహజం' అనే వాక్యం ఈ పాఠంలోనిది

1. సంస్కరణ
2. సందేశం
3. హరిశ్చంద్రుడు
4. మన సంస్కృతి

33. పుస్తకములు – పుస్తకాలు. ఈ మార్పును భాషాశాస్త్రంలో ఇలా అంటారు

1. లోపదీర్ఘ ప్రక్రియ
2. విప్రకర్ష
3. ఆగమము
4. ఆదేశము

34. 'దక్షిణ' పదానికి వికృతి

1. దక్షిన
2. దక్కిన
3. దక్కినం
4. దచ్చినం

35. 'చంపకమాల' అనగా

1. సంపెంగపూల దండ
2. కలువపూల దండ
3. జాజిపూల దండ
4. మందారపూల దండ

36. ‘అశని’ పదానికి పర్యాయపదాలు

1. పిడుగు, అన్నము
2. పిడుగు, నిర్ఘాతము
3. అన్నము, నిర్ఘాతము
4. అగ్ని, కులిశం

37. ‘దద్యోధనము’ ఇందలి సంధినామము

1. సవర్ణదీర్ఘసంధి
2. గుణసంధి
3. యణాదేశసంధి
4. వృద్ధిసంధి

38. ‘ఘర్మసలిలంబులు’ అనగా (అర్థం)

1. స్వచ్ఛమయిన నీరు
2. బురదనీరు
3. వర్షపునీరు
4. చమటనీరు

39. ‘ససేమిరా’ పాఠం ఈ ప్రక్రియకు చెందినది

1. కథ
2. కథానిక
3. కథాకావ్యం
4. ఆత్మకథ

40. 'అపేయము' సమాస నామము

1. షష్ఠీతత్పురుష సమాసము
2. చతుర్థీతత్పురుష సమాసము
3. తృతీయాతత్పురుష సమాసము
4. నఞ్‌తత్పురుష సమాసము

41. 9వ తరగతి 'పద్యరత్నాలు' అనే పాఠంలో 'సంసారమోహంలో చిక్కుకోనివాడే నీ సేవకుడు' అన్న శతకకర్త

1. కూచిమంచి తిమ్మకవి
2. యథావాక్కుల అన్నమయ్య
3. కంచర్ల గోపన్న
4. పక్కి అప్పలనర్సయ్య

42. 'అమృతం' పదానికి నానార్థాలు

1. నీరు, పాలు
2. నీరు, కీలాలం
3. ఉదకము, జలము
4. కీలాలం, తోయము

43. 'అనాదిస్రోతస్సు' నుండి గ్రహింపబడిన పాఠం

1. చూడటమనే కళ
2. బతుకు పుస్తకం
3. ప్రబోధం
4. ప్రేరణ

44. 'పొమ్మెవ్వడ నేను నీకు బుద్ధులు సెప్పన్' ఈ పద్యపాద రచయిత బిరుదు

1. ఉభయకవిమిత్రుడు
2. ప్రబంధ పరమేశ్వరుడు
3. కవికోకిల
4. వాగమశాసనుడు

45. 'భాగ్యము' ఈ పదానికి వికృతి

1. భాగము
2. బాగ్గెము
3. బాగ్యము
4. భోగము

46. 'శివతాండవం' కావ్య రచయిత

1. సామల సదాశివ
2. పుట్టపర్తి నారాయణాచార్యులు
3. పిలకా గణపతిశాస్త్రి
4. దువ్వూరి రామిరెడ్డి

47. 'ధూర్జటి' అనగా

1. విష్ణువు
2. బ్రహ్మ
3. శివుడు
4. ఇంద్రుడు

48. ‘గోరంత దీపాలు’ పాఠ్య ఇతివృత్తం

1. సామాజిక సేవ
2. నైతిక విలువలు
3. శ్రమపట్ల గౌరవం
4. మానవ స్వభావం

49. ‘కష్టం’ పదానికి వికృతి

1. కట్టం
2. కసి
3. కస్తి
4. కృషి

50. ‘యక్షుడి అప్పు’ అనే పాఠంలో ‘ఇపుడు తెలిసింది. నీవు రామగిరి కాదు, శేషగిరి కాదు. ఏ పూటెట్లా గడుస్తుందా అని ఏడిచే బాపతు.’ ఈ మాటలు అన్నది

1. కేశవదాసు
2. కనకారావు
3. పూజారి
4. రామగిరి

51. ‘పురంధ్రి’ పదానికి వ్యుత్పత్త్యర్థం

1. గృహమును ధరించునది
2. గిరిని ధరించునది
3. భూజమును ధరించునది
4. సాగరమును భరించునది

52. ‘ఒరవడి దిద్దు’ అనే జాతీయాన్ని ఈ అర్థంలో వాడతారు

1. మానవత్వంతో మెలగడం
2. మార్గదర్శకంగా ఉండటం
3. నలుగురు వెళ్ళే మార్గంలో వెళ్ళటం
4. మానసిక సంతోషాన్ని పొందటం

53. “పేదరాజు ప్రేమను మెచ్చి ప్రేమజూపె
రాణి; ప్రేమకు ధనము కారణము కాదు”
ఇందలి అలంకారం

1. ఉత్ప్రేక్ష
2. రూపకము
3. ఉపమా
4. అర్థాంతరన్యాస

54. ‘మహోర్ములు’ ఇందలి సంధి

1. సవర్ణదీర్ఘసంధి
2. గుణసంధి
3. వృద్ధిసంధి
4. యణాదేశసంధి

55. ‘ద్విపద’ లో యతిమైత్రి (ప్రతిపాదంలో)

1. రెండవగణం మొదటి అక్షరం
2. రెండవగణం చివరి అక్షరం
3. మూడవగణం మొదటి అక్షరం
4. మూడవగణం చివరి అక్షరం

56. పంచతంత్ర కథలలో కందుకూరి వీరేశలింగం అనువదించినది

1. మిత్రలాభము
2. మిత్రభేదము
3. కాకోలుకీయం
4. లబ్ధప్రణాశం

57. 'కైరవం' పదానికి అర్థం

1. తెల్లతామర
2. ఎర్రతామర
3. తెల్లకలువ
4. ఎర్రకలువ

58. 'భృంగం' పదానికి అర్థం

1. నెమలి
2. లేడి
3. పుష్పం
4. తుమ్మెద

59. తెలుగులో తొలి రామాయణం

1. రంగనాథ రామాయణం
2. భాస్కర రామాయణం
3. మొల్ల రామాయణం
4. శ్రీమద్రామాయణ కల్పవృక్షం

60. దశరథుని పుత్రకామేష్టి యాగాన్ని నిర్వహించినవారు

1. వశిష్ఠుడు
2. విశ్వామిత్రుడు
3. ఋష్యశృంగుడు
4. కౌశికుడు

61. ‘కళకంఠుడు’ ఇందలి ‘కళ’ శబ్దము

1. సంస్కృతము
2. సంస్కృతసమము
3. ప్రాకృతము
4. దేశ్యము

62. ‘చందురుడు’ అను పదం

1. సంస్కృతభవము
2. ప్రాకృతభవము
3. ప్రాకృతసమము
4. దేశ్యము

63. వానలుకురిసినం బంటలు పండును. ఈ వాక్యము దీనికి ఉదాహరణ

1. తుమున్నర్థము
2. అనంతర్యార్థము
3. చేదర్థము
4. శత్రర్థము

64. ప్రతిపాదంలో మూడవ గణంగా 'రగణం' ఉండే వృత్తము

1. చంపకమాల
2. ఉత్పలమాల
3. శార్దూలము
4. మత్తేభము

65. భారతాంధ్రీకరణలో నన్నయభట్టుకు సహాయపడినవారు

1. నారాయణభట్టు
2. అధర్వణుడు
3. వేములవాడ భీమకవి
4. భట్టుమూర్తి

66. వచనము లేకుండా కావ్యమును రచించుట ప్రౌఢత్వమును సూచించునని తెల్పినవారు

1. నన్నయ
2. తిక్కన
3. ఎఱ్ఱన
4. పోతన

67. 'చిరుతొండనంబికథ' ఈ ప్రబంధములోనిది

1. కాశీఖండము
2. భీమఖండము
3. హరవిలాసము
4. పాండురంగ మహాత్మ్యము

68. ‘శివతత్వసారము’ రచయిత

1. పండితారాధ్యుడు
2. పాల్కురికి సోమనాథుడు
3. నన్నెచోడుడు
4. ప్రతాపరుద్రుడు

69. ‘వీరభద్ర విజయము’ ఈ కవి కృతి

1. పెద్దన
2. పోతన
3. కేతన
4. మారన

70. గుణవంతుల సంపర్కముచే అల్పవస్తువు కూడ గౌరవమునందుచున్నది. పూలతో గూడిన దారము శిరస్సున ధరియింపబడుచున్నది. ఇందలి అలంకారము

1. ఉపమా
2. రూపకము
3. ఉత్ప్రేక్ష
4. అర్థాంతరన్యాస

71. అచ్చతెనుగునకు వర్ణములు

1. 50
2. 55
3. 56
4. 36

72. ఆంధ్ర మహాభారత అరణ్యపర్వ శేషమును పూరించిన కవి బిరుదు

1. ఉభయకవిమిత్రుడు
2. శంభుదాసుడు
3. కవిసార్వభౌముడు
4. ఆంధ్రకవితా పితామహుడు

73. రామాయణమునందలి కాండముల సంఖ్య

1. 5
2. 6
3. 7
4. 8

74. వరూధినీ, ప్రవర వృత్తాంతము ఈ ప్రబంధములోనిది

1. ఆముక్తమాల్యద
2. పారిజాతాపహరణము
3. పాండురంగ మహాత్మ్యము
4. మనుచరిత్ర

75. 'ప్రభావతీ ప్రద్యుమ్నం' ఒక

1. ప్రబంధము
2. పురాణము
3. నాటకము
4. యక్షగానము

76. 'వేయిపడగలు'

1. పౌరాణిక నవల
2. చారిత్రక నవల
3. సాంఘిక నవల
4. వ్యంగ్య నవల

77. సజాతీయ వృత్తాలతో వ్రాయబడిన శతకం

1. ఆంధ్రనాయక శతకం
2. దాశరథీ శతకం
3. వేమన శతకం
4. సుమతీ శతకం

78. వ్యాకరణాంశాలను పురస్కరించుకొని తెలుగు ఈ ద్రావిడ భాషాకుటుంబానికి చెందినది

1. ఉత్తర ద్రావిడభాష
2. దక్షిణ ద్రావిడభాష
3. మధ్య ద్రావిడభాష
4. తూర్పు ద్రావిడభాష

79. రెండు సాంప్రదాయక పదాలు కలిసి వేరొక అర్థాన్ని చేకూరుస్తాయి. ఉదాహరణకు 'చింతచిగురు' ఈ ప్రక్రియను భాషాశాస్త్రంలో ఇలా పిలుస్తారు

1. అర్థద్యోతకత
2. నానార్థకత
3. స్వయంద్యోతకత
4. వ్యాకరణద్యోతకత

80. 'విజయ విలాసం' రచించిన కవి

1. కాసుల పురుషోత్తంకవి
2. చేమకూర వెంకటకవి
3. కందుకూరి రుద్రకవి
4. కూచిమంచి తిమ్మకవి

81. గిడుగు రామమూర్తిపంతులు ఈ భాషకు వ్యాకరణం వ్రాశారు

1. సవర
2. లంబాడి
3. కోయ
4. చెంచు

82. 'నిగమశర్మోపాఖ్యానము' గల గ్రంథము

1. కాశీఖండము
2. పాండురంగ మహాత్మ్యం
3. శ్రీకాళహస్తీశ్వర మహాత్మ్యం
4. ఆముక్తమాల్యద

83. ఆంధ్రప్రాంతంలో వాడే 'నాగలి' అనే పదాన్ని రాయలసీమలో ఇలా పిలుస్తారు

1. దుక్కి
2. నక్కు
3. మడక
4. నొగ

84. తెలుగులో మొదటి జ్ఞానపీఠ పురస్కార గ్రహీత

1. సి. నారాయణరెడ్డి
2. రావూరి భరద్వాజ
3. విశ్వనాథ సత్యనారాయణ
4. గుర్రం జాషువా

85. పేరడీ కవితను ఆంధ్ర సాహిత్యంలో ప్రవేశపెట్టిన ఘనత ఈయనకు చెందుతుంది

1. శ్రీశ్రీ
2. జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి
3. ఆలూరి బైరాగి
4. శ్రీరంగం నారాయణబాబు

86. తెలుగులో ప్రహసనాలకు ఆద్యుడు

1. కందుకూరి వీరేశలింగం
2. చిలకమర్తి లక్ష్మీనరసింహం
3. పానుగంటి లక్ష్మీనరసింహం
4. భమిడిపాటి కామేశ్వరరావు

87. 'రాజుకువలయానందకరుడు' ఇందలి అలంకారము

1. స్వభావోక్తి
2. అతిశయోక్తి
3. శ్లేష
4. రూపకము

88. 'రామాభ్యుదయం' రచయిత

1. మాదయగారి మల్లన
2. అయ్యలరాజు రామభద్రుడు
3. నంది తిమ్మన
4. పింగళి సూరన

89. 'రేఫం' ఈ ప్రయత్నంతో ఉచ్చరింపబడుతుంది

1. పార్శ్విక ప్రయత్నం
2. కంపిత ప్రయత్నం
3. తాడిత ప్రయత్నం
4. ఊష్మ ప్రయత్నం

90. క్రింది వానిలో అచ్చతెనుగు కబ్బం

1. యయాతి చరిత్ర
2. మైరావణ చరిత్ర
3. విప్రనారాయణ చరిత్ర
4. అనిరుద్ధ చరిత్ర

91. ధ్వనిశాస్త్రం ప్రకారం 'అ'

1. వివృతము, కంఠ్యము
2. వివృతము, తాలవ్యము
3. వివృతము, ఓష్ఠ్యము
4. వివృతము, అనునాశికము

92. ఏదేని ఒక విషయమును విరివిగా వ్రాయుటను ఇలా అంటాము

1. పీఠిక
2. వ్యాసము
3. ప్రహసనము
4. జీవితచరిత్ర

93. పద్యపాదంలోని మొదటి అక్షరాన్ని ఇలా పిలుస్తారు

1. ప్రాస
2. మైత్రి
3. యతి
4. యతిమైత్రి

94. 'వరవిక్రయం'

1. నవల
2. కథానిక
3. వ్యాసము
4. నాటకము

95. క్రియతో అన్వయం కలదానిని ఇలా అంటాము

1. కారకము
2. తుల్యము
3. అనుప్రయుక్తము
4. భావము

96. 'కవిరాజు' బిరుదాంకితుడు

1. గుర్రం జాషువా
2. విశ్వనాథ సత్యనారాయణ
3. తుమ్మల సీతారామమూర్తి
4. త్రిపురనేని రామస్వామి

97. శ్రీకృష్ణదేవరాయలు రచించిన ప్రబంధము

1. ఆముక్తమాల్యద
2. వసుచరిత్ర
3. రాజశేఖరచరిత్ర
4. కళాపూర్ణోదయము

98. వీరరసానికి స్థాయీభావము

1. క్రోధం
2. జిగుప్స
3. భయం
4. ఉత్సాహం

99. పీఠికకు మరోపేరు

1. వ్యాసం
2. విమర్శ
3. ఆముఖం
4. శ్రీముఖం

100. తెలుగులో వసుచరిత్రకు తొలితెలుగు వ్యాఖ్యానము రచించినది

1. సోమనాథుడు

2. జగన్నాథుడు

3. మల్లినాథుడు

4. గోవిందరాజు